మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :198 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 16-12-2024 పేజీలు :4 వెల : 2రూ

## రేవంత్ రెడ్డి ప్రకటనపై,

# చంద్రబాబు కీలక నిర్ణయం..



**నమస్తే హైదరాబాద్ :** "మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి" అనే స్లోగన్‌తో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్.. మార్పు దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే మొన్నటివరకు ఉన్న టీఎస్ (%ూ%)ను టీజీ(%ు+%)గా మార్చేసింది. ఆ తర్వాత.. గతంలో ఉన్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చుతూ.. సచివాలయంలో కొత్త తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది. వీటితో పాటు నంది పేరుతో ఇచ్చి అవార్డులను.. గద్దర్ అవార్డులుగా ఇవ్వాలని నిర్ణయించింది. ఇదే క్రమంలో.. పలు యూనివర్సిటీల పేర్లను కూడా మార్చాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఇప్పటికే కోఠి మహిళల కళాశాల పేరును చాకలి ఐలమ్మ మహిళల విశ్వవిద్యాలయంగా మార్చేసింది. దాంతో పాటు.. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును కూడా మార్చాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయం తీసుకుంది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి.. తెలంగాణ వైతాళికుడిగా పేరొందిన.. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు కూడా. కాగా.. రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయంపై ఏపీ సీఎం చంద్రబాబు తాజాగా స్పందించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో.. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు.. తన స్పందన తెలియజేశారు. హైదరాబాద్‌లో ఉన్న తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టిన పొట్టి శ్రీరాములు పేరును మార్చే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌లో పొట్టి శ్రీరాములు పేరుతో తెలుగు యూనివర్సిటీని కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాటు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ తరువాతే ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిందని చంద్రబాబు గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1985 డిసెంబరు 2న అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం ఈ యూనివర్సిటీని ప్రారంభించింది. కాగా.. దానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంగా పేరు పెట్టారు. అప్పటి నుంచి ఆ పేరుతోనే వర్సిటీని కొనసాగుతోంది. పదో షెడ్యూల్‌లో ఉండటంతో రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయినప్పటికీ.. యూనివర్సిటీ పేరు మార్చలేదు. రాష్ట్ర విభజన జరిగి ఈ పదేళ్లు పూర్తయినందున.. వర్సిటీ పేరు మార్చేందుకు మార్గం సుగమమైంది. దీంతో.. తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు తొలగించి.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సురవరం ప్రతాప రెడ్డి పేరును పెట్టేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్ధమైంది. కాగా.. ఇప్పటికే ఈ వర్సిటీలో కేవలం తెలంగాణ విద్యార్థుల ప్రవేశాలకు మాత్రమే నోటిఫికేషన్ జారీచేయటం గమనార్హం.


# తెలుగు రాష్ట్రాలపై చలిపులి..

**నమస్తే హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాలపై చలిపులి..పంజా విసురుతోంది. ఉన్నట్లుండి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. పెరిగిన చలి తీవ్రతతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. ఆదిలాబాద్‌లో కనిష్టంగా 6.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకాగా..అల్లూరి జిల్లా మినుములూరులో 8 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత రికార్డయింది. నిర్మల్‌లో 8.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా సాధారణం కన్నా 5.5 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రత నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో కూడా చలి తీవ్రత కొనసాగే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కుమ్రంభీమ్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది..వాతావరణశాఖ. మరోవైపు మెదక్ జిల్లా గతంతో పోలిస్తే చలితీవ్రత పెరిగిందని చెబుతున్నారు..స్థానికులు. ఇక హైదరాబాద్ నగరంలోనూ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 14 డిగ్రీల సెల్సియస్‌కు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో చలిపులి పంజా విసురుతోంది. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే ఛాన్స్ ఉ



ందంటున్నారు..వాతావరణశాఖ అధికారులు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని..ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని చెబుతున్నారు.

## అపోలో ఆస్పత్రి ఐసీయూలో ఎల్‌కే అద్వానీకి చికిత్స..



**నమస్తే హైదరాబాద్ :** దేశ మాజీ ఉప ప్రధాని, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక సభ్యులు లాల్ కృష్ణ అద్వానీ ఇప్పటికీ ఐసీయూలోనే చికిత్స పొందుతున్నారు. శనివారం(డిసెంబర్ 14) అస్వస్థతకు గురైన అద్వానీకి ఢిల్లీలోని అపోలో ఆస్పత్రిలోని ఐసీయూలో ఆయన చికిత్స అందిస్తున్నారు. అద్వానీ ఆరోగ్యంలో ఎలాంటి మెరుగుదల లేదు. అతనికి వృద్ధాప్యానికి సంబంధించిన అనేక వ్యాధులు ఉన్నాయని వైద్యులు తెలిపారు. శనివారం అద్వానీ ఆరోగ్యం క్షీణించింది. దీంతో వెంటనే అపోలో ఆస్పత్రిలో చేర్పించారు. మూత్రంలో కండర ద్రవ్యరాశి పెరగడం వల్ల

2లో

## ప్రముఖ తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ హఠాన్మరణం..



**నమస్తే హైదరాబాద్ :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తబలా విద్యాంసుడు జాకీర్ హుస్సేన్ (73) హఠాన్మరణం చెందారు. అనారోగ్యంతో అమెరికా శాన్ ఫ్రాన్సిస్కోలోని

2లో

## ఒక్కొక్కరి ఖాతాల్లోకి రూ.12 వేలు..

# ఈనెల 28 నుంచే..!



**నమస్తే హైదరాబాద్ :** సంచలన నిర్ణయాలతో.. సంక్షేమ పథకాల అమలుతో దూసుకెళ్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ మరో గుడ్ న్యూస్ వినిపించింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు.. భూమిలేని పేద కూలీలకు అకౌంట్లలో ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఈ హామీని ఈనెల 28వ తేదీ నుంచే అమలు చేయనున్నట్టు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే.. ఈ రూ. 12వేల రూపాయలను రెండు విడుతల్లో నిరుపేదల ఖాతాల్లో జమ చేయనున్నట్టు తెలిపిన భట్టి.. మొదటి విడత డబ్బులను 28వ తారీఖునే జమ చేయనున్నట్టు వెల్లడించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ మేరకు ప్రకటన చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం 1885లో డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని భట్టి విక్రమార్క తెలిపారు. దేశంలోని నిరుపేదల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్ కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజైన డిసెంబరు 28 నుంచే.. నిరుపేద కూలీలకు మొదటి విడత డబ్బులు రూ. 6 వేలు వారి వారి ఖాతాల్లో జమ చేయనున్నట్టు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇదిలా ఉంటే.. కొత్త సంవత్సరంలో సంక్రాంతి పండుగ నుంచే అన్నదాతలకు రైతు భరోసా డబ్బులు అందజేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మరోవైపు.. ఇప్పటికే సన్న వడ్లకు క్వింటాకు ఇస్తున్న రూ. 500 బోనస్ ద్వారా ప్రతి ఏకరాకు రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు అదనంగా రైతులు లబ్ధి పొందుతున్నారని భట్టి వివరించారు. ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తోందని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏడాది పాలనలో వ్యవసాయానికి, రైతుల కోసం నేరుగా రూ. 50,953 కోట్లు ఖర్చు చేసిందని భట్టి పేర్కొన్నారు.

## పకడ్బందీగా టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు..




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 15: తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. 783 గ్రూప్ 2 సర్వీసుల పోస్టుల భర్తీకి నేడు, రేపు (డిసెంబర్ 15, 16) పరీక్షలు జరుగుతాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,368 పరీక్ష కేంద్రాలలో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ మేరకు ఇప్పటికే ఉదయం సెషన్‌లో పేపర్ 1 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. మధ్యాహ్నం సెషన్‌లో పేపర్ 2 పరీక్ష జరుగుతుంది. ఒక్క నిమిషం నిబంధన వల్ల పలు చోట్ల ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను అధికారులను పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించలేదు. వీరంతా కన్నీరు కారుస్తూ బయటే ఉండిపోయారు. కాగా గ్రూప్ 2 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ 2022, డిసెంబరు 29న ప్రకటన జారీ చేయగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5,51,943 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం సెషన్‌లో జరిగిన గ్రూప్ 2 పేపర్ 1 పరీక్ష సమయంలో బేగంపేట్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం పరిశీలించారు. చాలా ఏళ్ల తరువాత గ్రూప్ 2 పరీక్ష నిర్వహిస్తున్నామని, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులంతా ఎలాంటి సందేహాలు తావులేకుండా ప్రశాంతంగా పరీక్షకు

2లో

# పకడ్బందీగా టీజీపీఎస్సీ గ్రూప్ 2 పరీక్షలు..

హాజరు కావాలని, ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఫలితాలు త్వరలోనే ఇస్తామన్నారు. గ్రూప్ 2 పరీక్ష మొత్తం 4 పేపర్లకు జరుగుతుంది. ఒక్కోపేపర్‌కు 150 మార్కుల చొప్పున పరీక్ష ఉంటుంది. పరీక్షలు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఉంటాయి. డిసెంబర్ 16 (సోమవారం) పేపర్ 3, 4 పరీక్షలు జరగనున్నాయి.

# ప్రముఖ తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ హఠాన్మరణం..

ఓ ఆసుపత్రిలో చేరిన ఆయన కాసేపటి క్రితమే కన్నుమూశారు. ఆయన మృతితో భారతీయ చలన చిత్ర రంగం, సంగీత అభిమానులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. ముంబైలో పుట్టిన జాకీర్ హుస్సేన్ పద్మశ్రీ, పద్మవిభూషన్ వంటి ప్రతిష్ఠాత్మక అవార్డులను సొంతం చేసుకున్నారు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ గత కొన్నేళ్లుగా గుండె జబ్బుతో బాధపడుతున్నారు. పరిస్థితి విషమించడంతో అమెరికా శాన్ ఫ్రాన్సిస్కోలోని ఓ ఆసుపత్రిలో ఆస్పత్రిలో ఆయనను చేర్పించారు. అయితే పరిస్థితి విషమించడంతో జాకీర్ హుస్సేన్ కన్నుమూసినట్లు తెలుస్తోంది. జాకీర్ హుస్సేన్ 9 మార్చి 1951న ముంబైలో జన్మించారు. అతని తండ్రి ఉస్తాద్ అల్లా రఖా దేశంలోని ప్రముఖ పెర్కషన్ వాద్యకారుడు. అతను పండిట్ రవిశంకర్, ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ వంటి గొప్ప కళాకారులతో జుగల్బందీ ప్రదర్శించేవాడు. తన తండ్రి అల్లా రఖా మార్గాన్ని అనుసరించి, ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ సంగీతాన్ని తన కెరీర్‌గా ఎంచుకున్నాడు. ఆ తర్వాత దానినే తన జీవితంగా చేసుకున్నాడు. జాకీర్ హుస్సేన్ చాలా చిన్న వయస్సు నుండి తబలా నేర్చుకోవడం ప్రారంభించాడు. అతని మొదటి గురువు అతని తండ్రి. జాకీర్ హుస్సేన్ 11 సంవత్సరాల వయస్సులో సంగీత శిక్షణ తీసుకున్నాడు. సంగీత ప్రపంచానికి ఆయన చేసిన విశేష కృషికి గాను ఆయనకు పద్మశ్రీ, పద్మవిభూషణ్ వంటి ప్రతిష్ఠాత్మక అవార్డులు వరించాయి. జాకీర్ తబలా వాద్య నైపుణ్యానికి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. అయన బాలీవుడ్ పాటలకు కూడా పనిచేశారు. కాగా జాకీర్ సన్నిహితుడు ప్రముఖ చిత్రకారుడు రాకేష్ చౌరాసియా కూడా జాకీర్ హుస్సేన్ ఆరోగ్యంపై గత వారం అప్‌డేట్ ఇచ్చారు. జాకీర్ హుస్సేన్ రక్తపోటుకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారని ఆయన చెప్పారు.

# అపోలో ఆస్పత్రి ఐసీయూలో ఎల్‌కే అద్వానీకి చికిత్స..

అతని ఆరోగ్యం బలహీనంగా మారింది. ప్రస్తుతం ఆయన అపోలో ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. లాల్ కృష్ణ అద్వానీకి గత రెండు వారాలుగా ఆరోగ్యం బాగాలేదని కుటుంబసభ్యులు తెలిపారు. శనివారం ఆయన ఇంద్రప్రస్థ అపోలోలో చేరారు. అపోలో ఆసుపత్రి సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ వినీత్ సూరి పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా కూడా అద్వానీ జీ కుటుంబం, వైద్యులతో మాట్లాడారు. లాల్ కృష్ణ అద్వానీ వయస్సు 97 ఏళ్లు. గత 4-5 నెలల్లో ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రిలో చేరడం ఇది నాలుగోసారి. అంతకుముందు, అతను ఆగస్టు నెలలో ఆసుపత్రిలో చేర్పించారు. లాల్ కృష్ణ అద్వానీ కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆయన ఆరోగ్యం దృష్ట్యా ఇప్పుడు బీజేపీ సీనియర్ నేతలు తమ నివాసంలోనే ఉండి, బహిరంగ కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. అద్వానీని ఈ సంవత్సరం దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. అయితే అనారోగ్య కారణాల వల్ల ఆయన ఆ గౌరవాన్ని అందుకోలేకపోయారు. ఈ కారణంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి భారతరత్న అందించి, అభినందనలు తెలిపారు. భారతీయ జనతా పార్టీలో లాల్ కృష్ణ అద్వానీ చాలా ముఖ్యమైన పాత్ర పోషించారు. అద్వానీ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%=ూూ%) వాలంటీర్‌గా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. 1947లో ఆర్ఎస్ఎస్ కార్యదర్శి అయ్యారు. 1970లో తొలిసారి రాజ్యసభ ఎంపీ అయ్యారు. 1980లో బీజేపీ ఏర్పడిన తర్వాత అద్వానీ ఎక్కువ కాలం బీజేపీ అధ్యక్షుడిగా కొనసాగారు. 1998 నుంచి 2004 వరకు అటల్ బిహారి వాజ్‌పాయ్ హయాంలో హోం మంత్రిగా పనిచేశారు. దీంతో పాటు 2002 నుంచి 2004 వరకు ఉప ప్రధానిగా ఉన్నారు. 2015లో ఆయనకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది. అలాగే, అతనికి 2024లో భారతరత్న లభించింది.

# కిషన్‌రెడ్డికి మహాకుంభమేళా ఆహ్వానపత్రిక

హైదరాబాద్, డిసెంబరు15: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న మహా కుంభమేళా ఆహ్వాన పత్రిక కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డికి అందింది. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి ప్రతినిధి బృందం కిషన్ రెడ్డికి యూపీ ప్రభుత్వ ఆహ్వాన పత్రికను అందజేసింది. 12 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహా కుంభమేళాకు వివిధ దేశాల నుంచి 30 కోట్ల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని కిషన్ రెడ్డి తెలిపారు. కుంభమేళాకు వచ్చే భక్తుల సౌకర్యార్థం యూపీ ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తూ కుంభమేళా కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు. మహా కుంభమేళా సందర్భంగా 6 రోజుల స్నానాలను భక్తులు, సాధుసంతులు అత్యంత పవిత్రంగా భావిస్తారని తెలిపారు. కుంభమేళా ప్రారంభమయ్యే జనవరి 13(పౌర్ణమి)తో పాటు జనవరి 14(మకర సంక్రాంతి), 29(మౌని అమావాస్య), ఫిబ్రవరి 3(వసంత పంచమి), ఫిబ్రవరి 12(మాగి పౌర్ణమి), ఫిబ్రవరి 26(మహా శివరాత్రి) ఇందులో ఉన్నాయని కిషన్‌రెడ్డి వివరించారు.

# రంగనాయక స్వామి ఆలయంలో అంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ నమూనా చిత్రాన్ని పరిశీలించిన కొండల్ రెడ్డి

పోచారం డిసెంబర్ 15 (నమస్తే హైదరబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట లోని బునీల సమేత రంగనాయక స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆలయ నమూనా ను పరిశీలించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణంలో దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, మాజీ చైర్మన్ పోలగోని రాజేష్ గౌడ్, మాజి ఎంపీటీసీ నాగ్రి శ్రీశైలం, అఖిటి బల్ రెడ్డి, పత్తేపు శ్రీహరి,ప్రభాకర్,



రావి కాంత్, దర్శన్, సాయి నాథ్,లక్ష్మణ్,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి..





దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చింత శ్రీకాంత్ గురువారం రాత్రి ద్విచక్ర వాహనంతో తాటి చెట్టును ఢీకొని మృతి చెందాడు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు, ఆదివారం విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి మృతి చెందిన శ్రీకాంత్ ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఝాన్సీ రెడ్డి. అనంతరం కామరెడ్డి గూడెం గ్రామానికి చెందిన మరిపెల్లి యాకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు, ఆదివారం విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మృతి చెందిన మరిపెల్లి యాకన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదంలో చనిపోవడం చాలా బాధాకర విషయం అని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు , ప్రతి కార్యకర్తకి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటున్నానని తెలిపారు, ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సృజన్ నాయక్ , మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, ధర్మారెడ్డి, మండల ఎన్ ఎస్ యు అధ్యక్షుడు ఉమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడపల్లి రవి, పల్లపు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# సింగిరెడ్డి పద్మారెడ్డిని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

### త్వరగా కోలుకొని ప్రజాసేవలో ఆకాంక్ష కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన సింగిరెడ్డి పద్మారెడ్డి

బోడుప్పల్( నమస్తే హైదరాబాద్): బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి గత నెలలో లిఫ్ట్ ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో సింగిరెడ్డి పద్మా రెడ్డిని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,డిపిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్లు పలువురు నాయకులు సింగిరెడ్డి పద్మారెడ్డిని పరామర్శించారు.త్వరగా కోలుకొని ప్రజాసేవ కార్యక్రమాలలో పాల్గొనాలని పలువురు



కాంగ్రెస్ నేతలు ఆకాంక్షించారు. తనపై ప్రేమాభిమానాలతో పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రేయోభిలాషులకు సింగిరెడ్డి పద్మారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి



నమస్తే హైదరాబాద్ : సర్పంచుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల ఆంజనేయులు అన్నారు .ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వాన్ని నిధులతో పాటు తమ సొంత నిధులను వెచ్చించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించినట్లు తెలిపారు. సొంత నిధులను వెచ్చించి అప్పుల పాలైనట్లు తెలిపారు. పెండింగులో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అమల బాలకృష్ణ, భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ ఆయ్యప్ప స్వామీ మహా పడిపూజ




నమస్తే హైదరాబాద్ : తుర్కపల్లి మండలంలోని వెంకట పూర్ గ్రామ పరిధిలో గల జీఅర్ఎస్ కన్వెన్షన్ హాలులో ఆదివారం శ్రీ హరిహరసూతుడు అయ్యప్ప స్వామి వారి మహాపడి పూజ కార్యక్రమం జీ అర్ ఎస్ కన్వెన్షన్ హాలు అధినేత జీ రమేష్ చేతుల మీదుగా పత్తిపాటి రామారావు గురుస్వామి ఆధ్వర్యంలో మాహాపడి పూజను ఘనంగా నిర్వహించారు ముందుగా గణపతి పూజ,సుబ్రమణ్య స్వామి పూజ,అయ్యప్ప స్వామి ఆదంగా పూజ,అష్టోత్తరం నిర్వహించి పంచామృతాలతో అభిషేకించి,పూలతో అలంకరించి పూజలు నిర్వహించి పడిని వెలిగించారు భజనలు చేస్తూ భక్తితో శ్రీ అయ్యప్ప స్వామిని వేడుకున్నారు అనంతరం అన్నప్రసాద వితరణ,తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ మాహపడి పూజలో గురుస్వాములు పత్తిపాటి హనుమంత రావు,తిప్పారం నగేష్, తిప్పారం బహ్మచారి,పుట్ట ఆంజనేయులు,కట్కూరి రాజు,మడిగే వెంకట్ స్వామీ, ఉప్పు పెద్ది రాజు,పల్లే నరేష్, శాగర్ల పరమేష్,పాముల బాలకృష్ణ,వంగాల ఉదయ్,లింగాల నరసింహ, బండారి కనకరాజు, వేముల మల్లేష్,ఆదిములం రాజేష్, రసాల ఐలేశ్, గంగరబోయిన కార్తిక్,కశిర బోయిన బాలకృష్ణ,గిద్దే కరుణాకర్, జిట్టా బాలకిషన్,గిద్దె సుధాకర్,దానబోయిన బొందయ్య,గుంటి బాల మల్లేష్,కొడారి రామస్వామి, పోతరాజు కృష్ణ,కొండం మణికంఠ,గొప్ప సంతోష్ రెడ్డి అయ్యప్ప భక్తులు వెంకటాపూర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం..



నమస్తే హైదరాబాద్ : ఖానాపురం మండలం ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన సంఘటన ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారిపేట గ్రామానికి చెందిన మూడు వీరన్న తన పాడి పశువుల కోసం సుమారు 30 వేల విలువైన పశుగ్రాసం నిల్వ చేసుకున్నాడు. ఆదివారం మధ్యాహ్నం ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. దీంతో మంటలు ఆర్పే లోపు పశుగ్రాసం మొత్తం కాలి బూడిదై పోయింది. తన పశువులు ఆకలితో అలమటిస్తాయని, తిరిగి పశుగ్రాసం కొనడానికి తన వద్ద ఆర్థిక స్తోమత లేదని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# కీర్తిశేషులు నర్రి పున్నమ్మ మరణించిన,ఆమె జ్ఞాపకాలు మరువలేనివి....


## టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది న ర్రి స్వామి

నమస్తే హైదరాబాద్ : మునుగోడు నియోజకవర్గంలోని ధర్మా బాద్జీగూడెం గ్రామం అత్యంత వెనుకబడిన కుటుంబంలో జన్మించి మల్లారెడ్డి గూడెం గ్రామం కోడలుగా నరి భగవంతయ్య భార్యగా 50 సంవత్సరాల క్రితం గ్రామంలో అడుగిడి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయినప్పటికీ మనోధైర్యంతో,తెలివితేటలతో కష్టాన్ని నమ్ముకుని కష్టజీవిగా పేరు తెచ్చుకున్నారు.కీర్తిశేషులు నర్రి పున్నమ్మ మల్లారెడ్డిగూడెం చుట్టుపక్కల గ్రామాలలో శ్రమజీవిగా శ్రామికుల గొంతుగా అనేక లేబర్ సంఘాలలో మహిళలకు లీడర్ గా వ్యవహరించారు. తన భర్త నర్రి భగవంతుయ్య అనేక లేబర్ సంఘాలలో చురుకుగా పనిచేసి లీడర్ గా ఉన్నారు. అందుకని గ్రామంలోని ప్రజలంతా తెలంగాణ ఉద్యమ సమయంలో నూతనంగా ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీ నుంచి మండల ప్రాదేశిక సభ్యురాలుగా ఎంపీటీసీగా మహిళకు అవకాశం వచ్చినప్పుడు తెలిసేటటువంటి నాయకత్వ లక్షణాలున్నటువంటి నర్రి భగవంతుయ్య-పున్నమ్మలను సర్వేల్ ఎంపీటీసీ-2 గా నిలబెట్టి గ్రామ ప్రజలు గెలిపించుకున్నారు.ఆ విధంగా కీర్తిశేషులు నర్రి పున్నమ్మ నారాయణపురం మండల చుట్టుపక్కల గ్రామాలలో సుపరిచితురాలు ఆమెకు ముగ్గురు సంతానము మొదటి సంతానం కూతురు ఆది అండాలు చెరువుగట్టు గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్ గా పని చేశారు రెండవ సంతానం కుమారుడు నర్రి నరసింహ ఎంపీటీసీగా పనిచేసి ప్రస్తుతం నారాయణపురం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా ఉన్నారు. మూడవ సంతానం చిన్న కుమారుడు నర్రి స్వామి, విద్యార్థి ఉ



ద్యమ నేతగా, నిరుద్యోగ ఉద్యమ నేతగా అనేక ఉద్యమాలు చేసి,తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షునిగా, లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా, చౌటుప్పల్ కోర్టు నుంచి బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి గా హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్నారు. నర్రి స్వామి గారు మునుగోడు నియోజకవర్గం నుంచి బీసీలకు రాజ్యాధికారం కావాలన్నా లక్ష్యంతో ఇప్పటికి రెండుసార్లు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీ అభ్యర్థిగా కూడా పోటీ చేయడం జరిగింది. ఈనెల 17 మంగళవారం ఉదయం 10:15 నిమిషాలకు కీర్తిశేషులు నర్రి పున్నమ్మ విగ్ర ఆవిష్కరణ మరియు సంవత్సరీకం కార్యక్రమము మల్లారెడ్డిగూడ గ్రామంలో జరుగుతుంది.ఈ సందర్భంగా ఆమె చిన్న కుమారుడు తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ పోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి మాట్లాడుతూ శ్రమజీవి ఆదర్శమూర్తి మా అమ్మగారు కీర్తిశేషులు నర్రి పున్నమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు పాల్గొని ఆమె ఆత్మకు శాంతిని చేకూర్చాలని కోరుకుంటున్నాం అన్నారు.

# జనహితమే తన అభిమతం అంటున్న జనహితం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ దువ్వ నవీన్



నమస్తే హైదరాబాద్ : మునుగోడు నియోజకవర్గం పరిధిలో ఉన్న సమస్యలపై పోరాటం,తద్వారా పరిష్కారమే తన లక్ష్యం అని పత్రిక విలేఖర్లలో అన్నారు. ఈ నేపథ్యంలో గతంలో ఫ్లోరైడ్ సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కార దిశగా పోరాడారు. అంతే కాకుండా వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించి,తన సేవ భావాన్ని చాటుకున్నారు.ప్రస్తుతం ఏ ఆరోగ్య సమస్యలున్న తన మొబైల్ (7569905720) ద్వారా ఉచిత సలహాలు, సూచనలు ఇస్తానని చెప్పారు.తన చివరి శ్వాస వరకు మెరుగైన సమాజం కోసం పోరాడుతనని అన్నారు.ఆయనకు అధికారం పరామవధి కాదని,జనహితమే తన ధ్యేయమని తెలియజేసారు.

# రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

## – నిరసన తెలిపిన గ్రామస్తులు




నమస్తే హైదరాబాద్ : పొద్దటూరు గ్రామం నుంచి మేడిపల్లి గేట్ వరకు, పొద్దటూరు నుంచి టంగుటూరు (ఈర్లపల్లి గేట్) వరకు ప్రధాన రోడ్డు అధ్వానంగా తయారైంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం గ్రామస్తులు, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు గుంతలయంగా ఉందని, ప్రయాణించలేని దుస్థితి నెలకొందని పలు మార్లు అధికారులు, ఎమ్మెల్యేకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే, అధికారులు స్పందించి వెంటనే రోడ్డు పనులను చేరపట్టాలని, లేదంటే పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి, నాయకులు బి.వెంకట్ రెడ్డి, పట్నం మోహన్ రెడ్డి, పి.రఘు పతిరెడ్డి, పట్నం రాజిరెడ్డి, పి.గోపాల్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి, గ్రామస్తులు మేకల గోపాల్ రెడ్డి, కవేలి జంగారెడ్డి, పి. అబ్బాస్ స్వామి, పి.శ్రీనివాస్ రెడ్డి, మేకల రఘుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ మల్లారెడ్డి, సురకంటి, చాకలి వెంటేష్, సంజీవ రెడ్డి, వార్డు సభ్యులు నర్సింలు, రామ్ రెడ్డి, కె.గోవర్ధన్ రెడ్డి, మాణిక్యం, చాకలి రాములు, వడ్ల వీరయ్య, పి.జనార్ధన్ రెడ్డి, ఎ.బల్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాది రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజు, లక్ష్మణ్, బ్రమ్మం. సీహెచ్.నర్సింలు, నక్క అమర్, సింహం, కొండకల్ శ్రీకాంత్, తలారి శ్రీనివాస్, ఎల్.కుమార్, పాండుగౌడ్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ఎరువుల ధరలను తగ్గించాలి రైతు సంఘం

## మండల అధ్యక్షులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి




నమస్తే హైదరాబాద్ : సిపిఎం పార్టీ ఆత్మకూరు మండల సమావేశం కందడి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా తుమ్మల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఎరువుల ధరలను అడ్డగోలుగా పెంచి రైతుల పై మోయలేని భారాలు పెట్టీ రైతుల నడ్డి విరుస్తుంది.రైతులు వ్యవసాయాన్ని మానుకునే విధంగా,కూలీలుగా మారే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి అని విమర్శించారు .వెంటనే పెంచిన ధరలు తగ్గించాలని లేనిపక్షంలో రైతులందరినీ పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. గతంలో డి ఎ పి బస్తా 1350 ఉండగా ఇప్పుడు 1650 కి పెరిగింది 20: 20 కి 150 రూపాయలు పెరిగింది. ఇతర కాంప్లెక్స్ ఎరువుల అన్నింటిపై దాదాపు వంద రూపాయలకు పై గా ధరలను పెంచి రైతులను నట్టేట ముంచిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం అవుతున్న వారు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయలేక విఫలమయింది. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదు, రైతు భరోసా నిధులు ఇవ్వలేదు, పెంచుతామన్న ఆసరా పెన్షన్ లు పెంచలేదు. మహిళలకు 2500 ఇవ్వలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. తక్షణమే ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ సమితి జిల్లా కార్యదర్శి కానుగంటి శ్రీశైలం, రచ్చ గోవర్ధన్,వేముల బిక్షం, రాచమల్లసత్తయ్య,కనుకుంట్ల మధుసూదన్ రెడ్డి,సిరుగురు అంజయ్య, సామ వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## శ్రీతేజ్‌ను అందుకే కలవలేకపోతున్నా..



సంధ్య థియేటర్ తొక్కిసలాటలో గాయపడి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతోన్న శ్రీ తేజ్ ఆరోగ్యంపై అల్లు అర్జున్ స్పందించారు. త్వరలోనే బాలుడిని కలుస్తానంటూ ఆయన ట్వీట్ చేశారు. 'నేను నిత్యం శ్రీతేజ్ గురించి ఆలోచిస్తున్నా. దురదృష్టవశాత్తూ ఆ ఘటన జరిగింది. ప్రస్తుతం శ్రీతేజ చికిత్స తీసుకుంటున్నాడు. లీగల్ ప్రొసీడింగ్స్ కారణంగా నేను ఆ పిల్లాడిని కలవలేకపోతున్నాను. శ్రీతేజ్‌నీ, అతని కుటుంబాన్ని ఇప్పుడు కలవొద్దని సూచించారు. నేను శ్రీతేజ్ గురించి నిత్యం ప్రార్థిస్తాను. వైద్య, కుటుంబపరమైన అవసరాలను తీరుస్తాను. ఆ కుటుంబానికి సంబంధించి బాధ్యతలను తీసుకుంటాను. శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలి. త్వరలోనే అతన్ని, అతని కుటుంబాన్ని కలుసుకుంటానని ఆశిస్తున్నాను' అని అల్లు అర్జున్ తెలిపారు.కాగా సంధ్య థియేటర్ దుర్ఘటన తరువాత హీరో అల్లు అర్జున్, నిర్మాతలు రవిశంకర్, నవీన్ ఎర్నేని, దర్శకుడు సుకుమార్‌తో పాటు పుష్ప-2 టీమ్ అంతా తీవ్ర మనస్తాపంలో వున్నారు. ప్రస్తుతం కిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ హస్పిటల్ ఖర్చులు హీరో అల్లు అర్జున్‌తో పాటు మైత్రీ మూవీస్ నిర్మాతలు బాధ్యతగా తీసుకున్నారు. దుర్ఘటన జరిగిన రోజు నుంచి హస్పటల్ ఖర్చులు తమ బాధ్యతగా స్వీకరించారు. భవిష్యత్‌లో కూడా శ్రీతేజ్ పూర్తి ఆరోగ్యంగా కోలుకునే వరకు వైద్య ఖర్చులన్నీ అల్లు అర్జున్‌తో పాటు నిర్మాతలే భరించడానికి సిద్ధంగా వున్నారు. ఇటీవల శ్రీతేజ్ వైద్యంలో భాగంగా అవసరమైన ఓ ఇంజెక్షన్‌ను ఖర్చుకు వెనుకాడకుండా సింగపూర్‌ను నుంచి తెప్పించారు. ఇటీవల హీరో అల్లు అర్జున్ తాను 25 లక్షల రూపాయలు ప్రకటించడంతో పాటు హస్పటల్ ఖర్చులు, భవిష్యత్‌లో ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటానని తెలియజేసిన సంగతి తెలిసిందే. దుర్ఘటన జరిగిన రోజు నుంచి నిర్మాత బన్నీవాస్, మైత్రీ నిర్మాలు, హీరో అల్లు అర్జున్ అండ్ టీమ్ ఎప్పటికప్పుడూ శ్రీతేజ్ ఆరోగ్య అప్‌డేట్‌ను తెలుసుకుంటున్నారు. ఆ విషయాలను హీరో అల్లు అర్జున్‌కు తెలియజేస్తున్నారు. ?ఇటీవల నిర్మాత బన్నీవాస్ తరుచుగా హస్పటల్‌కు కూడా వెళుతూ శ్రీతేజ్ యోగాక్షేమాలు కనుక్కుంటున్నారు. శ్రీతేజ్ పూర్తి ఆర్యోగంగా కోలుకునేవరకు హీరో అల్లు అర్జున్ తరపున వారి అప్‌డేట్‌లను హీరో టీమ్ ఎప్పటికప్పుడూ తెలుసుకుంటున్నారు. త్వరలోనే శ్రీతేజ్ కోలుకోవాలని అందరం ఆశిద్దాం.

# వాల్‌నట్స్ నెల రోజులపాటు క్రమం తప్పకుండా తీసుకుంటే ఏం జరుగుతుందో తెలుసా?



వాల్‌నట్స్ గురించి తెలియని వారుండరు. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేసే సూపర్ ఫుడ్. ఇందులో ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్, ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. వాల్‌నట్‌లను క్రమం తప్పకుండా తినడం వల్ల శరీరానికి అనేక రకాలుగా మేలు జరుగుతుంది. ముఖ్యంగా నెల రోజులపాటు సరైన పరిమాణంలో వీటిని తీసుకుంటే మీ కళ్లను మీరే నమ్మలేనంత మార్పు గమనిస్తారు. ప్రతిరోజూ వాల్‌నట్‌లను తినడం వల్ల మీ గుండె ఆరోగ్యం, మెదడు, రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వాల్‌నట్‌లను క్రమం తప్పకుండా తినడం వల్ల మీ ఆరోగ్యంపై అనేక గొప్ప ప్రభావాలను చూపుతుంది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి గుండెకు చాలా మేలు చేస్తాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతాయి. గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

మెదడుకు మేలు

వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు మెదడు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అల్జీమర్స్ వంటి వృద్ధాప్యంతో సంభవించే మానసిక సమస్యలను నివారిస్తుంది. వాల్‌నట్స్‌లో మంచి మొత్తంలో కాల్షియం, మెగ్నీషియం ఉన్నాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడంలో ప్రయోజనకరంగా ఉంటాయి.బరువు తగ్గడంలో సహాయం

వాల్‌నట్స్‌లో ప్రొటీన్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇది చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. దీని కారణంగా, ఇది ఆకలిని నియంత్రిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అదనంగా, వాల్‌నట్స్‌లో జింక్, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు కూడా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి.

చర్మం-జుట్టుకు మేలు వాల్‌నట్స్‌లో ఉండే విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. జుట్టు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. ఇది చర్మాన్ని ముడతల నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. జుట్టు రాలడం సమస్య నుంచి ఉపశమనం అందిస్తుంది.

రోజుకు ఎన్ని వాల్‌నట్‌లు తినాలి? అయితే వాల్‌నట్స్ సరైన పరిమాణంలో తిన్నప్పుడే మీకు ప్రయోజనకరంగా ఉంటాయి. రోజూ 5-7 వాల్‌నట్‌లను మాత్రమే తినాలి. ఇవి పూర్తి పోషకాలను అందిస్తాయి. ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వాల్‌నట్‌లను ఎక్కువగా తినడం వల్ల అధిక కేలరీలు అందుతాయి. దీంతో బరువు పెరగడానికి కారణమవుతుంది. కాబట్టి సరైన పరిమాణంలో మాత్రమే వీటిని తీసుకోవాలి.

# 17 పైసలతో కిలోమీటరు ప్రయాణం..!



నెమో స్కూటర్ ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 130 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. పట్టణ వాసుల కోసం ప్రత్యేకంగా దీన్ని రూపొందించారు. ఈ స్కూటర్ చ్ఛాలా తేలికగా ఉండడం వల్ల ట్రాఫిక్ రద్దీలో చాలా సులభంగా డ్రైవింగ్ చేయవచ్చు. ఎకో, స్పోర్ట్స్, హైపర్ అనే మూడు రకాల డ్రైవింగ్ మోడ్ లలో అందుబాటులో ఉంది. కొత్త స్కూటర్ లో 1500 డబ్ల్యూ సామర్థ్యం కలిగిన బీఎల్ డీసీ మోటారు ను ఏర్పాటు చేశారు. మూడు రకాల స్పీడ్ కంట్రోల్ ఆప్షన్లతో అందుబాటులోకి వచ్చింది. గంటకు 65 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఆకర్షణీయమైన సిల్వర్, వైట్ కలర్ స్కీములలో నెమో విడుదలైంది. నెమో స్కూటర్ లో లిథియం-అయాన్ బ్యాటరీ ప్యాక్ ను ఏర్పాటు చేశారు. ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుక వైపు డ్యూయల్ షాక్ అబ్జార్వర్ అమర్చారు. రెండు వైపులా హైడ్రాలిక్ బ్రేకులతో వాహనాన్ని సమర్థవంతంగా నియంత్రణ చేయవచ్చు. వీటితో పాటు కాంబి బ్రేకింగ్ సిస్టమ్ కూడా ఏర్పాటు చేశారు. ఎలక్ట్రిక్ స్కూటర్ పై ప్రయాణం చేయడానికి కిలోమీటరుకు కేవలం 17 పైసలు మాత్రమే ఖర్చవుతుంది. పూర్తి చార్జింగ్ తో దాదాపు 130 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. ఈ స్కూటర్ లో ఎల్ఈడీ యూనిట్ తో ప్రాజెక్టర్ హెడ్ ల్యాంప్, ఐదు అంగుళాల ఫుల్ కలర్ టీఎఫ్టీ డిస్ ప్లే, స్మార్ట్ సీఏఎన్ కలిగిన బ్యాటరీ సిస్టమ్ రిమోట్ పర్యవేక్షణ, ట్రాకింగ్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. అలాగే మొబైల్ పరికరాలను చార్జింగ్ చేసుకోవడానికి యూఎస్ బీ పోర్టు, పార్కింగ్ స్థలం నుంచి స్కూటర్ ను బయటకు తీయడంలో రైడర్ కు సహాయ పడే రివర్స్ అసిస్ట్ ఫీచర్ కూడా ఏర్పాటు చేశారు. కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ యతిన్ గుప్తా మాట్లాడుతూ జాయ్ ఇ బైక్ కేటగిరీ కింద నెమో స్కూటర్ ను ప్రారంభించినట్టు చెప్పారు. తమ పోర్ట్ పోలియోలోని బలపేతం చేయడంతో పాటు వినియోగదారులు ఆకాంక్షలకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్దినట్టు వెల్లడించారు. స్థిరమైన, సమర్థవంతమైన, వినూత్నమైన రవాణా సాధనాన్ని కోరుకునేవారికి నెమో స్కూటర్ మంచి ఎంపిక అవుతుందన్నారు. మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. పర్యావరణానికి అనుకూలంగా ఉండడంతో పాటు పెట్రోలు ధరల బాధ లేకపోవడంతో వీటిని కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. దాదాపు అన్ని రకాల ద్విచక్ర వాహన తయారీ సంస్థలు ఈ విభాగంలో తమ వాహనాలను విడుదల చేస్తున్నాయి. రానున్న పదేళ్లలో ఈ రంగం విపరీతంగా ప్రగతి సాధిస్తుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# అదరగొట్టిన భారత అమ్మాయిలు.



అండర్ 19 మహిళల ఆసియా కప్ 2024లో భారత క్రికెట్ జట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 68 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా 7.5 ఓవర్లలోనే అందుకుంది. లక్ష్య ఛేదనలో రెండో బంతికే టీమిండియా తొలి వికెట్ కోల్పోయింది. జి త్రిష పరుగులేమీ చేయకుండానే పెవిలియన్ చేరుకుంది. అయితే ఆ తర్వాత కమిలినీ, సానికా చాల్కే జోడీ 67 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో టీమిండియా విజయం సాధించింది. టీమ్ ఇండియా తరపున జి కమిలిని అత్యధిక పరుగులు చేసింది. కమిలి 29 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో అజేయంగా 44 పరుగులు చేసింది. సానికా చాల్కే 17 బంతుల్లో 3 ఫోర్ల సాయంతో 19 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పాకిస్థాన్ బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే ఈ నిర్ణయంతో పాకిస్థాన్‌కు ఎదురుదెబ్బ తగిలింది. భారత బౌలర్ల ముందు పాకిస్థాన్ మోకరిల్లింది. పాకిస్థాన్ 20 ఓవర్లు పూర్తిగా ఆడింది. కానీ 70 పరుగులు కూడా చేయలేకపోయింది. ఆఖరికి అన్నీ ఓవర్లు ఆడి 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. కోమల్ ఖాన్ పాకిస్థాన్ తరపున అత్యధికంగా 24 పరుగులు చేసింది. ఫాతిమా ఖాన్ 11 పరుగులు చేసింది. ఇతర బ్యాటర్లు రెండంకెల స్కోరుకు కూడా చేయలేదు. జోషిత వీజే, మిథిలా వీ, పరుణికా సిసోడియా తలో వికెట్ తీశారు. సోనమ్ యాదవ్ 4 ఓవర్లలో 6 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టింది. సోనమ్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో సత్కరించింది

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 16-12-24 (4).pmd 4 12/16/2024, 3:59 AM